దిన పత్రిక తొలి సమయం

శనివారం , 31 - 1 -2026

# ప్రజాసేవే లక్ష్యంగా మీ ముందుకు వస్తున్న మద్దెల సుధీర్ కుమార్

## 24వ కార్పొరేటర్ అభ్యర్థిగా నామినేషన్ దాఖలు



**తొలిసమయం, కొత్తగూడెం, జనవరి 30 :**
కొత్తగూడెం కార్పొరేషన్ 24డివిజన్ నుండి కార్పొరేటర్ అభ్యర్థిగా బిఆర్ఎస్ పార్టీ తరపున మద్దెల సుధీర్ కుమార్ కొత్తగూడెం కార్పొరేషన్ కార్యాలయంలో నామినేషన్ దాఖలు చేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ప్రజా సంక్షేమమే ధ్యేయంగా, డివిజన్ ను ఆదర్శవంతంగా తీర్చిదిద్దడమే లక్ష్యంగా తాను పోటీలో ఉన్నట్లు ప్రకటించారు. కాంగ్రెస్ ప్రభుత్వం అర్హులైన పేదలకు ఇస్తానన్న 6 గ్యారెంటీ పథకాలు, 420 హామీలు అందేవరకు ప్రజలకు అండగా ఉంటానని, డివిజన్ లోని సమస్యలపై తనకు పూర్తి అవగాహన ఉందని వాటి పరిష్కారం కోసం కృషి చేస్తానన్నారు. గత పదేళ్ల కెసిఆర్ పరిపాలనలో అభివృద్ధి విషయంలో ఎంతో ముందుకెళ్లిన కొత్తగూడెం గత రెండేళ్ల కాంగ్రెస్ పరిపాలనలో తిరోగమనంలో ఉందని తనను గెలిపిస్తే 24వ డివిజన్ ను అభివృద్ధి రంగంలో ముందుకు తీసుకెళ్తానని తెలిపారు. డివిజన్ ప్రజలు తమను ఆశీర్వదించి, భారీ మెజార్టీతో గెలిపించాలని విజ్ఞప్తి చేశారు

# కార్పొరేషన్ బరిలో చీకటి కార్తీక్ 44వ డివిజన్ కార్పొరేటర్‌గా నామినేషన్



**తొలిసమయం, కొత్తగూడెం, జనవరి 30 :**
కొత్తగూడెం కార్పొరేషన్ పాల్వంచ 44 వ డివిజన్ నుంచి కాంగ్రెస్ పార్టీ అభ్యర్థిగా భద్రాద్రి కొత్తగూడెం జిల్లా యువజన కాంగ్రెస్ అధ్యక్షులు చీకటి కార్తీక్ నామినేషన్ దాఖలు చేశారు. ఆయన వెంట కాంగ్రెస్ పార్టీ నాయకులు కాలువ భాస్కర్, కొత్తపల్లి రవికుమార్, కటుకూరి శేఖర్, జిల్లా యువజన కాంగ్రెస్ జనరల్ సెక్రటరీ లు అశోక్, మతిన్, ప్రణయ్ తదితరులు పాల్గొన్నారు.